

ద్వారకపేటలో ఆత్మీయ సమ్మేళనంలో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

# బీఆర్‌ఎస్.. రైతుల పక్షపాతి

- పాకాల రైతుల సంతోషాన్ని కళ్లారా చూశా
- రైతుల బాధలన్నీ నాకు తెలుసు
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- ద్వారకపేట ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట రూరల్, నవంబర్ 3: బీఆర్‌ఎస్ పార్టీ రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణం ద్వారకపేట రైతులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ ఈప్రాంత రైతుల బాధలన్నీ తనకు తెలుసని, అందుకే పాకాల రైతుల సంతోషాన్ని కళ్లారా చూశానని అన్నారు. కాల్వలను ఆధునీకరించి పునరుద్ధరణ చేపట్టి పాకాల ఆయకట్టు చివరి హెక్టార్ వరకు సాగునీరు అందించినట్లు తెలిపారు. రెండు పంటల సంస్కృతికి నాంది పలికింది బీఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. ప్రజలను ఓట్లు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే ఉందని చెప్పారు. ఏండ్లుగా ప్రజలను మోసం చేసిన ప్రతిపక్షాలకు ఇంకా పదవులపై మోజు పోలేదన్నారు. మోస పోతే గోస పడతామని, ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని కోరారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. సమర్థులకే మద్దతుగా నిలువాలని కోరారు. ప్రతిపక్ష నేతలు నియోజకవర్గంలో ఏం పనులు చేశారని ఓట్లు అడుగుతున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల సంక్షేమం గురించి సీఎం కేసీఆర్‌కు తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదన్నారు. నర్సంపేట వ్యవసాయ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని, ధాన్యం ఉత్పత్తి పెరిగిందని, గోదాంల నిర్మాణంతోపాటు సబ్సిడీ రుణాలు, రైతు ఆర్థికంగా వృద్ధి చెందేలా పలు రకాల పైలట్ ప్రాజెక్టులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, కౌన్సిలర్లు రామసహాయం శ్రీదేవి, మినుముల రాజు, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, రాయిడి దుశ్యంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రామసహాయం సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు

చెన్నారావుపేట, నవంబర్ 3: కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షుడు వజ్జంతి రాజు శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వైస్ ఎంపీపీ, మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీ, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు సాంబయ్య, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, వార్డు మెంబర్లు జున్నుతుల శ్రీధర్‌రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.



రాజుకు గులాబీ కండువా కప్పుతున్న కృష్ణారెడ్డి

## బీఆర్‌ఎస్ నియామకాలు

నర్సంపేట రూరల్/నల్లబెల్లి, నవంబర్ 3: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీలో శుక్రవారం పలు నియామకాలు జరిగాయి. పార్టీ నర్సంపేట మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా లక్నెపల్లికి చెందిన గన్న రాజేశ్‌రెడ్డిని, అసెంబ్లీ ఎన్నికల నల్లబెల్లి మండల మీడియా ఇన్‌చార్జిగాఇన్‌చార్జిగా అంబరగొండ రాజును నియమించారు.

## నేటి నుంచి ఎమ్మెల్యే పెద్ది ఎన్నికల ప్రచారం

నల్లబెల్లి, నవంబర్ 3: నర్సంపేట అసెంబ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పుట్టిన గడ్డ మండల కేంద్రం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి తెలిపారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉదయం 7.30గంటలకు బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రచారం మూడుచెక్కలపల్లి నుంచి భూల్యాతండా, ఎర్రచెర్వుతండా, వేదనగర్, శంషాబాద్, గోవిందాపూర్, లైన్‌తండా, కొండాపూర్, ఆసరవెల్లి, రాంపూర్, మేడెపెల్లి, గొల్లపల్లె, ఈర్యతండా, రామారావుతండా, గొల్లపల్లి, గుండ్లపహాడ్, గాంధీనగర్, ఒల్లెనర్సయ్యపల్లి, మామిండ్ల వీరయ్యపల్లి, పంతులుపల్లి, నాగరాజుపల్లెలో మొదటివిడత ప్రచారం నిర్వహించనున్నట్లు వివరించారు. నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి, విశ్లేషకులు, బీఆర్‌ఎస్ నేత ప్రకాశ్ పాల్గొంటారని తెలిపారు. మండల ఎన్నికల ఇన్‌చార్జి చెట్టుపెల్లి మురళీధర్‌రావు, సారంగపాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్‌చార్జిలు విడియాల ప్రభాకర్‌రావు, గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లి శివాజీ, మాలోత్ ప్రతాప్‌సింగ్, మోహన్‌రావు, ఆకుల సాంబరావు పాల్గొన్నారు.

## నర్సంపేట నామినేషన్ సెంటర్ పరిశీలన

*102 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్లు డీసీపీ వెల్లడి*

నర్సంపేట, నవంబర్ 3: నర్సంపేటలోని నామినేషన్ సెంటర్‌ను డీసీపీ రవీందర్ శుక్రవారం సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో 1,365 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో 102 సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ స్టేషన్లు గుర్తించామని తెలిపారు. అక్కడ పోలీసులను ఎక్కువగా నియమించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏసీపీ తిరుమల్, సీఐలు రవికుమార్, కిషన్ పాల్గొన్నారు.



నర్సంపేట: 20వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



నర్సంపేట: 10వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ కౌన్సిలర్ పద్మ, నాయకులు



నర్సంపేట రూరల్: నర్సంపేట 6వవార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు

# బీఆర్‌ఎస్ ప్రచార జోరు

- వార్డులు, గ్రామాల్లో చేసిన శ్రేణులు
- ఎమ్మెల్యే పెద్దికి మరోసారి అవకాశం ఇవ్వాలి
- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- కొనసాగిన ఇంటింటా ప్రచారం

నర్సంపేట, నవంబర్ 3: బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం నియోజకవర్గంలోని గ్రామాల్లో, పట్టణంలోని వార్డుల్లో ప్రచారం జోరుగా కొనసాగించారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోమారు అవకాశం ఇవ్వాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నర్సంపేటలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ మాట్లాడారు. నియోజకవర్గాన్ని గతంలో ఎవరూ పట్టించుకోలేదన్నారు. ప్రజలు మెజార్టీగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్దికి అండగా ఉన్నారన్నారు. కౌన్సిలర్ నాగిశెట్టి పద్మాప్రసాద్, రావుల సతీష్, రామస్వామి పాల్గొన్నారు.

### నర్సంపేట మండలంలో..

నర్సంపేట రూరల్: మండలంలో శుక్రవారం గురిజాల, ముగ్ధుంపురంలో సర్పంచ్‌లు గొడిశాల మమత, పెండ్యాల జ్యోతి, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత ఆధ్వర్యంలో, పట్టణంలోని ద్వారకపేట 6వవార్డులో కౌన్సిలర్ రామసహాయం శ్రీదేవి–సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఆకులతండాలోని సమావేశంలో బీఆర్‌ఎస్ డివిజన్ యూత్ కన్వీనర్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేటలో ఎమ్మెల్యే పెద్ది గెలిపించాలన్నారు. నాయకులు భూక్య కిషన్, రాజు, రమేశ్, ఈర్య, రాంబాబు, కొమ్మాలు, రవీందర్, తిరుపతి, సారంగం ఉన్నారు.

### ఇంటింటా ప్రచారం

నెక్కొండ: మండల కేంద్రంలో శుక్రవారం సొసైటీ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని కొనసాగించారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హయాంలో నియోజకవర్గం గణనీయ అభివృద్ధి సాధించిందని, మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతి, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఈదునూరి వెంకటేశ్వర్లు, ఈదునూరి రమేశ్, హెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్: ముగ్ధుంపురంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

### చెన్నారావుపేట మండలంలో..

చెన్నారావుపేట: బీఆర్‌ఎస్ ప్రచారాన్ని శుక్రవారం మండల కేంద్రంతోపాటు ఉప్పరపల్లి, అమినాబాద్, పాపయ్యపేట గ్రామాల్లో ఇంటింటా ప్రచారం, పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీ, పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి పాల్గొన్నారు. శంకరాంతండాలో డీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, డాక్టర్ ఉదయ్ సింగ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జడ్పీటీసీ పత్తినాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రఫీ, ముఖ్య నాయకులు బాల్నె వెంకన్న, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, క్లస్టర్ బాధ్యులు వీరారెడ్డి, మాజీ ఎంపీపీ జక్క అశోక్, యూత్ కన్వీనర్ కృష్ణచైతన్యరెడ్డి, రాంరెడ్డి, సర్పంచ్ కుండె మల్లయ్య, పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, పార్టీ గ్రామ అధ్యక్షులు సాంబయ్య, కడారి సాయిలు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటి తలుపు తట్టి..

ఖానాపురం: బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. యువకులు, మహిళలు, రైతులు గులాబీ జెండాలు చేతపట్టి ప్రతి ఇంటి తలుపు తట్టి సీఎం కేసీఆర్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పెద్ది చేపట్టిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, బుధరావుపేటలో పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, ధర్మారావుపేటలో బత్తిని శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌నగర్, మంగళవారిపేట, కొత్తూరు, రంగాపురం, రాగంపేటలో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



నెక్కొండ: నెక్కొండలో బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారంలో సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్‌ఎస్ నాయకులు



నర్సంపేట రూరల్: ఆకులతండాలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ డివిజన్ యూత్ కన్వీనర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి



చెన్నారావుపేట: పాత ముగ్దుంపురంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఖానాపురం: మంగళవారిపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు